క్లుప్తంగా

రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపిక


విద్యార్థిని గీతను అభినందిస్తున్న ఉపాధ్యాయిని

లక్కవరపుకోట: జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా విజయవాడలో ఆదివారం నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలకు జమ్మాదేవిపేట జ్యోతిరావుపూలే ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థిని కొమ్మినేని గీత ఎంపికయ్యింది. జిల్లా కేంద్రం విజయనగరంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థిని గీత ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా తరఫున హాజరుకానుందని ప్రిన్సిపాల్ విజయకుమార్‌పాత్రో తెలిపారు. విద్యార్థినిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

కూలిన మిద్దె ఇళ్లు

దత్తిరాజేరు: నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గడసాం గ్రామం లో పల్లికల అప్పన్నకు చెందిన మిద్దె ఇల్లు శనివారం కూలిపోయింది. ఇంట్లో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదని, సామగ్రి ధ్వసమైందని గ్రామ పెద్ద మజ్జి మహేష్ తెలిపారు. తహసీల్దార్, వీఆర్‌ఓకు సమాచారం అందించారు.

పేరిపిలో..

చీపురుపల్లి: వర్షాలకు పేరిపి గ్రామంలోని గడి వీధిలో రెడ్డి తౌడు, రెడ్డి రమేష్‌లకు చెందిన మిద్దె ఇళ్ల గోడలు కూలిపోయాయి.

గుండెనొప్పితో భవానీ మాలధారుడు మృతి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధికి దీక్ష విరమణ నిమిత్తం నగరానికి వచ్చిన భవానీ మాలధారుడు గుండెనొప్పితో మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. విజయనగరం జిల్లా చీపురుపల్లికి చెందిన అప్పలనాయుడు(50) తోటి బంధువులు, భక్తులతో కలిసి భవానీ మాల విరమణ నిమిత్తం శనివారం నగరానికి వచ్చాడు. రాత్రి 7 గంటల సమయంలో ఘాట్‌రోడ్డులోని క్యూలో నడుస్తుండగా ఒక్కసారిగా గుండెనొప్పి వచ్చింది. దీంతో సహచర భక్తులు స్థానికంగా ఉన్న అధికారులకు తెలిపితే వారు అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. అంబులెన్స్ ద్వారా ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే అప్పలనాయుడు మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సత్తాచాటిన గర్భాం మోడల్ స్కూల్ విద్యార్థినులు


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఉమాదేవి

మెరకముడిదాం: జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రం విజయనగరంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాస రచన, వక్తృత్వం పోటీల్లో గర్భాం మోడల్‌స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థినులు సత్తా చాటారు. ఆంగ్ల వ్యాసరచన పోటీల్లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని బి.ఉమాదేవి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల23న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొననుంది. అలాగే ఇదే పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఏ.పవిత్ర వక్తృత్వం (ఆంగ్లం)పోటీల్లో ద్వితీయ స్థానం, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న డి.శృతి తెలుగు వ్యాసరచనలో తృతీయ స్థానంలో నిలిచింది. విద్యార్థినులకు, వీరికి మార్గదర్శకం చేసిన ఉపాధ్యాయిని గీతా అన్నపూర్ణను ప్రిన్సిపాల్ డి.వి.ఎస్.అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు అభినంచారు.

చిరిగిన గోనె సంచుల సరఫరాపై ఆరా


వేంద్రాం రైతు సేవా కేంద్రంలో గోనె సంచులను పరిశీలిస్తున్న జేసీ సేథు మాధవన్

బొండపల్లి: కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరవేసేందుకు చిరిగిన గోనె సంచులు సరఫరా చేస్తున్నారని ప్రభుత్వం చేపట్టిన ఐవీఆర్ఎస్ సర్వేలో రైతులు ఫిర్యాదు చేయడంతో జేసీ సేథు మాధవన్ శనివారం బొండపల్లి, వేంద్రాం, ఒంపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లోని కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం సేకరించారు, ఎంత మందికి చెల్లింపులు చేశారు, ఇంకా ఎంత మంది రైతుల నుంచి ధాన్యం సేకరించాల్సి ఉందన్న వివరాలను రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు మంచి గోనె సంచులను సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కెరటాంలోని అన్నపూర్ణ రైస్ మిల్లులో తనిఖీలు చేశారు. ఆయన వెంట ఏడీఏ కె.మహరాజన్, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ మీనా కుమారి,తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు, ఏఈఓ సంతోష్ కుమార్, వేంద్రాం సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు చిరునామా జగన్

- దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచిన జగన్ పరిపాలన
- జగన్ నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉంది
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
- ఘనంగా మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు


చీపురుపల్లి: చీపురుపల్లిలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు కేక్ తినిపిస్తున్న నాయకులు


శృంగవరపుకోట: జామిలో వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


దత్తిరాజేరు: దత్తిరాజేరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి


బొండపల్లి: బొండపల్లిలో హాస్టల్ విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు,ప్రజాప్రతినిధులు

చీపురుపల్లి: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పరిపాలనకు చిరునామాగా వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నిలిచారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను చీపురుపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులతో కలిసి జెడ్పీ చైర్మన్ కేక్ కట్ చేశారు. ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థులకు, ఆస్పత్రిలో రోగులకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ, పారదర్శక పాలనను జగన్ అందించారని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పని చేయడం ప్రతీ కార్యకర్త గర్వంగా భావించాలన్నారు. కార్యకర్త లు కష్టపడి పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాజాం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కె.వి.సూర్యనారాయణరాజు, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బూత్ కమిటీల విభాగం జిల్లా అధ్యక్షుడు బూర్లె నరేష్, గరివిడి, గుర్ల జెడ్పీటీసీలు వాకాడ శ్రీనివాసరావు, శీర అప్పలనాయుడు, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల నాయకులు ఇప్పిలి అనంతం, మీసాల వరహాలనాయుడు, కోట్ల వెంకటరావు, మీసాల విశ్వేశ్వరరావు, కొణిశ కృష్ణంనాయుడు, తాడ్డి వేణు, పొట్నూరు సన్యాసినాయుడు, పతివాడ రాజారావు, గుడివాడ శ్రీరాములు, ఇప్పిలి గోవింద, గవిడి సురేష్, తోట తిరుపతి, స్వామినాయుడు, వలిరెడ్డి లక్ష్మణ, లెంక శ్రీరాములు, పొన్నాడ కుమార్, యలకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దత్తిరాజేరులో..

దత్తిరాజేరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి కేక్ కట్ చేశారు.

గజపతినగరంలో..

గజపతినగరం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వ హించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ గార తవుడు, నాయకులు, బెల్లాన త్రినాథరావు, కరణం ఆదినారాయణ, రెడ్డి పద్మావతి,రేగ సురేష్,కడుపుట్ల పైడిపునాయుడు, మంత్రి నరసింగరావు, పాంచ్రంకి సూర్యప్రకాష్, కె.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.అలాగే శ్రీరంగరాజపురంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు బెల్లాన త్రినాథ్, సర్పంచ్ గిడిజాల కామునాయుడు, లింగాలవలసలో సర్పంచ్ బొత్స కృష్ణ , నాయకుడు గార రమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

అన్నదానం

గజపతినగరం మండలంలోని రామన్నపేటలో వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సూరినాయుడు తదితరుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అన్నదానం చేశారు. మహిళలు, చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు.


బొండపల్లి: నెలివాడలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


గజపతినగరం: గజపతినగరంలో కేక్ కట్ చేస్తున్న మండల వైఎస్సార్‌సీపీ నాయకులు


గజపతినగరం: శ్రీరంగరాజపురంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


గుర్ల: గుర్లలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బొండపల్లిలో...

బొండపల్లి: మండలంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నం నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బొండపల్లి బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు పండ్లు పంచిపెట్టారు. అనంతరం నెలివాడ జంక్షన్ వద్ద గల ఎస్ఎంఎస్ కల్యాణ మండపంలో కేక్ కట్ చేశారు. ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైస్ ఎంపీపీ గొండేల ఈశ్వరరావు,తాడ్డి చందు, మహంతి రమణ,కర్రోతు శ్రీనివాసరావు,తాళ్లపూడి అప్పలనాయుడు,కోళ్ల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడలో..

గంట్యాడ: మండల కేంద్రంలో జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు లచ్చిరెడ్డి కృష్ణ, కృష్ణంరాజు, చిన్న పాల్గొన్నారు. అలాగే పెదవేమలిలో ఎంపీటీసీ పొటుపురెడ్డి భవాని, సర్పంచ్ వర్రి పాపునాయుడు కేక్ కట్ చేశారు. ఉప సర్పంచ్ చప్ప నారంనాయుడు, నాయకులు డోకుల అప్పలసత్యం, పి.అప్పారావు, ఆర్.ఎర్నాయుడు, ఎస్.సతీష్ పాల్గొన్నారు.

గుర్లలో..

గుర్ల: మండల కేంద్రంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు ఇజ్జిరోతు ప్రసాద్, సతివాడ సీతారాం, మంత్రి వెంకటరమణ కేక్ కట్ చేశారు.


గంట్యాడ: కేక్ కట్ చేస్తున్న నరసింహమూర్తి, జైహింద్‌కుమార్, అప్పారావు


గజపతినగరం: లింగాలవలసలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


గంట్యాడ: పెదవేమలిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ భవాని, సర్పంచ్ పాపునాయుడు


గజపతినగరం: రామన్నపేటలో అన్నదానం చేస్తున్న నాయకులు సూరినాయుడు, తదితరులు

ప్రజల కోసమే పనిచేశాం...

- మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


శృంగవరపుకోట: ఎస్.కోటలో మాజీ ఎమ్మెల్యే కడుబండికి కేక్ తినిపిస్తున్న నెక్కల నాయుడుబాబు

శృంగవరపుకోట: సంక్షేమానికి కేరాఫ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని దేవీ జంక్షన్‌లో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవీ ఆలయంలో పూజలు చేయించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి కడుబండి మాట్లాడుతూ జగనన్న పాలనలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ పథకాలు అందించామని, ఆస్పత్రులు, స్కూళ్లు అభివృద్ధి చేశామని, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సంక్షేమం అందిస్తా మని హామీ ఇచ్చి కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే హామీలు నెరవేర్చడం మానేసి ప్రతీకార, హత్యా రాజకీయాలు చేస్తోందన్నారు. నాడు అధికారంలో ఉండి ప్రజల కోసం పనిచేశాం. ఇప్పుడు ప్రతిపక్షంగా అదే పని చేస్తామన్నారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, డీసీసీబీ మాజీ చైర్మన్ వేచలపు చినరాము నాయుడు, ఎల్.కోట, జామి, కొత్తవలస ఎంపీపీలు గేదెల శ్రీనివాసరావు, సబ్బవరపు అరుణ, నీలంశెట్టి గోపమ్మ, ఎస్.కోట వైస్ ఎంపీపీ పి.వెంకటరమణ, జామి జెడ్పీటీసీ గొర్లె సరయు, వైఎస్సార్‌సీపీ వేపాడ, ఎస్.కోట, కొత్తవలస, జామి మండలాల అధ్యక్షులు మమ్ము లూరి జగన్నాథం, మోపాడ కుమార్, ఒబ్బిన నాయుడు, గొర్లె రవికుమార్, ఫోక్ అకాడమీ మాజీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, అయిదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జామి మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేశారు.

శారీరక,మానసిక ఆరోగ్యానికి ధ్యానమే మార్గం


చీపురుపల్లిరూరల్(గరివిడి): మాట్లాడుతున్న గరివిడి బ్రహ్మకుమారీస్ కేంద్రం ఇన్‌చార్జ్ హేమలత


శృంగవరపుకోట: ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కేశవరావు


శృంగవరపుకోట: ఎస్.కోట 'సిమ్' కేంద్రంలో ధ్యాన సాధన

చీపురుపల్లిరూరల్(గరివిడి): శారీరక, మానసిక ఆరోగ్యానికి ధ్యానమే మార్గమని గరివిడి ప్రజాపిత బ్రహ్మకుమారీస్ కేంద్రం ఇన్‌చార్జ్ హేమలత అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా గరివిడి అవంతీ సెయింట్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానంపై శనివారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి సులభమైన మార్గం ధ్యానం అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ,ఏఓ జి.అనిల్‌కుమార్,వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ధ్యానం అలవాటుగా మార్చుకోవాలి

శృంగవరపుకోట: ప్రస్తుతం అన్ని రంగాల్లో ఉన్న వాళ్లు తీవ్రమైన మానసిక ఒత్తిళ్లకులోనై అనారోగ్యం పాలవుతున్నారని, ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం అలవాటుగా మార్చుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. కేశవరావు అన్నారు. కళాశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక ఆరోగ్యానికి వ్యాయామం , మానసిక ఆరోగ్యానికి ధ్యానం సరైన మార్గాలు అన్నారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'సిమ్'లో..

స్థానిక సెంటర్ ఫర్ యోగా అండ్ మెడిటేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు బి.రామకృష్ణ నేతృత్వంలో సాధకులు శనివారం ధ్యానసాధన చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత, దృఢచిత్తం పొందవచ్చన్నారు. అనంతరం సాధకులకు యోగా మ్యాట్స్ అందజేశారు.

ఘనంగా గణిత దినోత్సవం



శృంగవరపుకోట: కౌముది స్కూల్‌లో శ్రీనివాస రామానుజన్‌కు నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయినులు


వేపాడ: విక్టరీ హైస్కూల్‌లో గణిత చార్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

శృంగవరపుకోట/వేపాడ: ఎస్.కోటలోని కౌముది గ్లోబల్ స్కూల్, వేపాడలోని శ్రీవిక్టరీ హైస్కూల్‌లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా శనివారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కౌముది స్కూల్‌లో ప్రిన్సిపాల్ శాంతి మహంతి ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితంలో క్విజ్, పజిల్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీవిక్టరీ హైస్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన గణిత చార్టులను స్కూల్ డైరెక్టర్ రాఘవ, కరస్పాండెంట్ దాలినాయుడు, పరిశీలించారు.

వాహన తనిఖీలు

గజపతినగరం: స్థానిక జాతీయ రహదారిలో శనివారం సాయంత్రం ఎస్ఐ కె.లక్ష్మణరావు, పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల పత్రాలు, వాహన చోద కుల లైసెన్స్‌లు పరిశీలించారు. ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ ధరించాలని సూ చించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, మద్యంతాగి వాహనం నడిపినా కేసులు తప్పవని హెచ్చరించారు.

అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి


నిరసన తెలుపుతున్న కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు

కొత్తవలస: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై పార్లమెంట్‌లో అనుచితంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తక్షణమే క్షమాపణలు చెప్పాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు డిమాండ్ చేశారు.గాంధీనగర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన తెలిపారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గాడి అప్పారావు మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం పుణ్యమా అని చట్ట సభల్లోకి వెళ్లిన వాళ్లే ఆయన గురించి ఎగతాళిగా మాట్లాడటం సబబుకాదన్నారు.

అమెరికాలో జననేత జన్మదిన వేడుకలు



కాలిఫోర్నియాలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నెలివాడ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బడిబట్ల వెంకట్, సభ్యులు

బొండపల్లి: విజయనగరం జిల్లా బొండపల్లి మండలం నెలివాడ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బడిబట్ల వెంకట్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఎన్ఆర్ఐ యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెలివాడ మాజీ సర్పంచ్ సీతబాబు కుమారుడు వెంకట్ అమెరికాలోని కాలిఫోర్నియాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తిస్తూ వైఎస్సార్‌సీపీ ఎన్ఆర్ఐ యూత్ వింగ్ నాయకుడిగా కొనసాగుతున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్‌చేసి సంబరాలు జరిపారు. ఇందులో యూత్ వింగ్ సభ్యులు పాల్గొన్నారు.

నిండా మునిగిన అన్నదాత


బొండపల్లి: బొండపల్లిలో వరికుప్పల చుట్టూ మోకాళ్ల లోతులో నిలిచిన వరదనీరు


చీపురుపల్లి: దేవరపొదిలాంలో నీట మునిగిన వరిపనలను చూపిస్తున్న రైతు


లక్కవరపుకోట: నిడుగట్టు గ్రామంలోని పొలాల్లో వరి కుప్పల చుట్టూ చేరిన నీరు


గజపతినగరం: గంగచోళ్లపెంట గ్రామంలో దెబ్బతిన్న పత్తి పంట

అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులు కురిసిన వర్షాలు అన్నదాతలను కోలుకోలేని దె బ్బ తీశాయి.వరితో పాటు అపరాల పంటలకు తీ వ్రనష్టం వాటిల్లింది. పలుగ్రామాల్లో రైతులు వరి కోతలు చేసి చేనును కుప్పలు పెట్టకుండా పొలా ల్లోనే వదిలేయడంతో వరి పనులు తడిసి ముద్దయ్యాయి. అలాగే కుప్పలు పెట్టిన చోట మడుల్లో నీరు చేరడంతో చేనుపాడవుతోంది.ధాన్యం రంగుమారడంతో పాటు మొలకలు వస్తుండడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందుగా వరి కోతలు అయినపొలాల్లో వేసిన పెసర, మినప పంటలు కూడా పాడవుతున్నాయి.పొలా ల్లో నీరు నిలిచిపోవడంతో మొక్కలు చివికిపో యి కుళ్లిపోతున్నాయి. పత్తిపంటకు కూడా ఈవ ర్షాలు చేటు చేశాయి. బొండపల్లి మండలంలో బి.వి.చానల్,ఎం.ఎస్.చానల్ నుంచి వచ్చిన వరద నీరు పొలాల్లో చేరడంతో వరి కు ప్పల చుట్టూ మోకాళ్ల లోతు వరకు వరద నీరు చేరింది.చీపురుపల్లి మండలంలోని దేవరపొదిలాం, నిమ్మలవలస, గుణిదాం, చొక్కరపాలెం తదితర గ్రామాల్లో దాదాపు 200 ఎకరాలకుపైగా వరి పంట నీట మునిగింది. 50 ఎకరాల వరకు మినప పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. గుర్ల మండలంలో సుమారు 300 ఎకరాల్లో పెసర, మినప పంటలు నీట మునిగి, చేను కుళ్లిపోవడంతో రైతులు కన్నీ టిపర్యంతమవుతున్నారు. కెల్ల, సొలిపిసోమరా జుపేట, గుర్ల, గోషాడ గ్రామాల్లో వరి చేను తడిసిపోవడంతో గింజలు మొలకెత్తాయి. – సాక్షి నెట్‌వర్క్


కొత్తవలస: సుంకరపాలెంలో వరద నీటిలో వరికుప్పలు


గుర్ల: కెల్లలో తడిసి ముద్దయిన వరి పనలు

వైభవంగా చండీహోమం


హోమం చేస్తున్న వేదపండితులు

కొత్తవలస: ముసిరాం గ్రామ సమీపంలోని తోటలోదుర్గమ్మ ఆలయంలో వేదపండితులు అంపోలు ఉమామహేశ్వరశర్మ ఆధ్వర్యంలో శనివారం వైభవంగా చండీహోమం నిర్వహించారు. వర్షంలోనూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి హోమం, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు మధ్యాహ్నం మహాఅన్నదానం చేశారు. గురుభవాని ఏడువాక వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.